# ప్రకృతి దేవుని ఏలా చిత్రిస్తుంది?

"అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు, పురుగులయొక్కయు, ప్రతిమా స్వరూపముగా మార్చిన" జనుల యొక్క ఆత్మ సంబంధమైన దృక్పథం ఎంత దారుణంగా ఉందో (రోమా 1:23). సృష్టికర్తను విడిచి సృష్టమును పూజించి సేవించేవారి స్థితి ఎంత విషాదకరంగా ఉందో!

ఐదు బంగారు గడ్డల రూపములను, ఐదు బంగారపు పందికొక్కులను చెల్లించి దేవుని శాంతిపరచజూచిన ఫిలిష్తీయుల గాథను చదువుతున్న ఒకని హృదయం పరితాపం చెందుతుంది (1 సమూ. 6:2-5ను చూడు).

సిరియనుల మనుస్సులో దేవుడు బహుగా పరిమితుడు, వక్రీకరింపబడినవాడునై యున్నాడు. ఒక దేవత పర్వతాలను మరొక దేవత లోయలను వశపరచుకొనియున్నట్టుగా వారు తలంచేవారు లేక భావించేవారు.

## దేవుని హేతుబద్ధంగా ఎరుగుట

తప్పుగా సమాచారం అందింపబడినప్పుడు, మానవ తార్కిక జ్ఞానంతో, సత్య దేవుని ఉనికిని, ప్రజలు ఎరుగగల సమర్థులైయుంటారు. బైబిలు లేకుండ కూడా వారాయనను గూర్చి పలు విషయాలు తెలిసికోగలరు.

### ఆయన సృష్టికర్త

అమెరికా దేశపు ప్రసిడెంట్ యొక్క నివాసమైన వైట్ హౌస్‌లోనికి ఒక టూరిస్టు నడిచిపోతున్నప్పుడు, అంతటి అద్భుతమైన నివాసాన్ని ఎవరో నిర్మించారన్న విషయం అతనికి చెప్పనవసరం లేదు. ఆలాటి విషయంలో స్వచ్ఛమైన తార్కిక వివేచన ఎంత స్పష్టంగా ఉంటుందంటే, హేతు బద్ధుడైన ఏ వ్యక్తియు మరో విధంగా దానిని ఆలోచింప లేదు. అలా చేయబడిన వస్తువుకు ఒక నిర్మాణకుడు ఉండాలి అనేదాన్ని జాయ్‌స్ కిల్మర్ వ్యక్తపరచినంత అమోఘంగాను, రమ్యంగాను ఎన్నడూ వ్యక్తపరచబడలేదు:

> వృక్షంవంటి మనోహరమైన పద్యాన్ని;
> నేనెన్నడు చూడనని నేననుకుంటాను
> వేసవికాలంలో ఆ వృక్షము ధరింపవచ్చు
> దాని కొప్పులో రాబిన్ యొక్క గూడును.

ఒక చెట్టు ఎవని గుండెలో కురియు మంచు పడింది,
అది వానతో సన్నిహితంగా జీవిస్తుంది;
ఒక చెట్టు దేని ఆకలిగొన్న నోరు ఒత్తిందో
భూమియొక్క మధుర ధారల రొమ్ముకు విరుద్ధంగా.

ఒక చెట్టు దినమంతా దేవుని వైపు చూస్తుంది
ప్రార్థించడానికి దాని ఆకు చేతులను ఎత్తుతుంది,
నావంటి అవివేకులచే పద్యాలు వ్రాయబడతాయి
అయితే దేవుడు మాత్రమే చెట్టును చేయగలుగుతాడు.[1]

**ఆయన మానవాతీతుడు**

నరమాత్రులు ఎవరో ప్రసాదించిన వస్తువులను వాడుకుంటారు, ఆకాశాన్నంటే గోపురాలు శబ్దంకంటే వేగంగా పయనించే విమానాలను నిర్మించుకోగలరు. ఏదియె లాగున్నా, లోకాన్నే నిర్మించే వ్యాపారంలోనికి వెళ్లడానికి మానవులు ఎన్నడు తెగించలేదు. మనం ఎరిగినట్టి విశ్వాన్ని రూపించగలవారు, నిజంగా, మానవాతీతులై ఉండాలి. స్పష్టంగా, సృష్టించిన దేవుడు మానవాళి కంటే అనంతంగా అధికుడైయుండాలి.

**ఆయన మహా శక్తిగలవాడు**

మహత్తరమైన గ్రహాలనుగూర్చి ఒకడు చదువునప్పుడు (మన భూమి 6,592,000,000,000,000,000,000 టన్నుల బరువు తూగుతుంది) అదృశ్యమైన హస్త బలముచే తమ గమనాల్లో నిలపబడతాయి. గనుక దేవుడు సర్వశక్తుడన్న విషయం బైబిలుచే చెప్పబడనవసరం లేదు. విదితంగా, దేవునికి ఎంత శక్తి ఉందో అంతటి వ్యక్తిని ఊహించడం నరమాత్రునికి కష్టతరమైయుంటుంది.

**ఆయన క్రమమైనవాడు**

రాత్రి, పగలు; వేసవి, శీతాకాలాలు తిరిగి రావడం, గ్రహణాలు ఎప్పుడు కలుగుతాయో ముందుగనే చెప్పగలగడంవంటి వాటిని ఒకడు గమనించినప్పుడు, "నేను దేవుణ్ణి ఎన్నడూ చూడకపోయినా, ఆయన ఎగుడు దిగుడైనవాడు కాదని నేనెరుగుదును; ఆయన క్రమము చట్టమునకు దేవుడైయున్నట్టు నేనెరుగుదును."

**ఆయన ఒక్కడే**

క్రమమైన యింటిగుండా ఒకడు నడచిపోతుండగా, కంటికి కనబడని యింటి వానిని గూర్చి కొంత తెలిసికొనియుండడం మాత్రమే గాక, ఒకనికి విరుద్ధంగా పనిచేసే మరియొకడు, అంటే, యిద్దరు కాపలావారు లేరని కూడా తెలుస్తుంది. ఆ యింటిని కాయువానికి ఎంతమంది సహాయకులున్నారో అతనికి తెలియకపోవచ్చు. అయితే ఒక మనస్సు, దాని నడిపింపు యింటి అంతటిలో అతనికి కన్పిస్తుంది. అలాగే, ప్రకృతిలో ఉన్న క్రమము, సంఘీభావము – దేవుడు ఒక్కడని ఆయనకు ఒకే మనస్సు ఉందని తార్కిక జ్ఞానం దృఢపరుస్తుంది.

**దేవుడు మంచివాడు**

మానవ దృష్ట్యా, కొన్ని ప్రతికూలమైన సంభవాలు ప్రకృతిలో కలుగుతాయి – తుఫానులు, వ్యాధి బాధలు, మరణం వంటివి – వివరింప వీలుపడనివై ఉన్నాయి. ఏది యెలాగున్నా, దుఃఖకరమైన వాటిని అధిగమించి ఎంతో హెచ్చుగా మానవుని క్షేమాన్ని గూర్చి ఎవరో ఆలోచిస్తున్నారనే రుజువులున్నాయి. విత్తువానికి విత్తనం, తినడానికి ఆహారం, ఆకాశంనుండి వర్షం, ఫలవంతములైన రుతువులు, హృదయాన్ని ఆనందంతో నింపుతున్నాడంటే, ఆయన ఉత్తముడై, దయగలవాడై ఉండాలి. అలాటి దయగల అనుగ్రహం యొక్క గురుతులు దుష్టుడగు దేవునినుండి రావు గనుక – కీడుయొక్క ప్రశ్నలకు జవాబు చెప్పలేకపోయినా, – దేవుడు ఉత్తముడని ఒకడు చెప్పవలసియుంటాడు.

**ఆయన అందాన్ని యిష్టపడతాడు**

ఆయన ఉత్తముడనే రుజువులవలెనే, దేవుడు అందాన్ని యిష్టపడతాడనే రుజువులు సృష్టి నిండా ఉన్నాయి. సృష్టిలో కొన్ని వికారమైనవి ఉన్నా – అవి తార్కిక జ్ఞానంతో వివరించడానికి వీలుపడకపోయినా ప్రకృతి సౌందర్యం ఎంత అధికంగా ఉందంటే – "దేవుడు అందమైన వాటిని ప్రేమిస్తాడు!" అని అశ్చర్యాన్ని వ్యక్తపరచక ఉండలేం. గులాబి నలుచదరంగా రంగు, సువాసన లేకుండ చేయబడవచ్చు, నైటెంగ్‌లు స్వరం లేకుండగనే చేయబడియుండవచ్చు; కండ్లు కొట్టబడకుండగనే నిర్మింపబడియుండవచ్చు, పెదవులకు చిరునవ్వులు లేకుండగనే బిగింపబడియుండవచ్చు. కొన్ని ప్రశ్నలకు జవాబు చెప్పలేక పోయినా, దేవుడు సౌందర్యాన్ని ప్రేమిస్తాడని దృఢపరచే ఎంతో ఎక్కువైన రుజువు ఉంది.

**ఆయన నీతిపరుడు**

మానవ దేహానికి నిర్మాణకుడు ఎలా ఉండవలసియుంటాడో, మానవ మనస్సాక్షికి కూడా అలాగే నిర్మాణకుడు ఉండియుంటాడు. తప్పు, ఒప్పుల జ్ఞానం మృతతుల్యమైన పదార్థం పుట్టించినట్టు భావించ వీలుపడదు. అటువలెనే, మనస్సాక్షికి నిర్మాపకుడైయున్న దేవుడు తానే, తప్పు, ఒప్పులు జ్ఞానం లేనివాడని భావించ వీలుపడదు. మరల రుజువు స్పష్టంగా ఉంది: మర్త్యుడగు మనిషికి దేవుడు కన్పించకపోయినా, తనను నిర్మించినవాడు నీతిపరుడని నరునికి తెలుసు.

## బయల్పాటువలన దేవుని ఎరుగుట

ప్రకృతి యొక్క వెలుగులో దేవుని గూర్చిన అనేక సత్యాలు దృఢంగా తెలిసికోగలిగి యుండగా, దేవుని ఎలా సేవించాలనే సంగతి మాత్రం ఏ కొండ ప్రక్కన వ్రాయబడలేదు సరిగదా, అది ఆకాశంలో మెరిపించబడలేదు. ప్రత్యేకమైన ప్రత్యక్షత లేకుండ మానవారంభాన్ని గూర్చి కొంతవరకు తెలిసికోవచ్చును గాని, మానవ బాధ్యత, మానవ

గమ్యం అనేవాటిని మాత్రం అలా తెలిసికొన వీలుపడదు. మత సంబంధంగా, మార్గము నేర్పరచుకొనడం నరుని వశంలో లేదు.

ప్రకృతి నరుని అవసరతలను ముందుగా చూచినట్టుంది, అందులో వాని సంతృప్తి కొరకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేయబడ్డాయి. గాలి ఊపిరితిత్తుల కొరకు, ఆహారము కడుపు కొరకు, ఒంటరి తనాన్ని పోగొట్టడం కొరకు భార్య అనే ఏర్పాట్లు జరిగాయి. అలాటి దయగల ప్రకృతి మానవుని మత సంబంధమైన అవసరతలు తీర్చకుండ విడువదు. మానవుని కొరకు ప్రకృతిలో యింత ప్రసాదింపబడగా, మానవుని మహా గొప్ప ఆవశ్యకతను తృప్తిపరచడానికి అవసరమైనవి లభ్యం కాలేదంటే ఒకడు బహుగా ఆశ్చర్యపడవలసి యుంటుంది.

ఒకడు ఎదురు చూచే విధంగానే, నరునికి దేవుడు ప్రత్యేకమైన విధానంలో తన్ను తాను బయలుపరచుకొన్నట్టు ఆధారపడదగిన చరిత్ర స్థిరపరుస్తోంది. తొలిగా యిది నోటి మాటద్వారాను, తరువాత కలలు దర్శనముల ద్వారాను, తరువాత రాళ్ళపై లిఖిత పూర్వక చట్టాల ద్వారాను, అటు తరువాత గ్రంథస్తం చేయబడిన చట్టాలు యివ్వబడ్డాయి. నరుడు తానుగా ఏమి ఎరుగలేడో దేవుడు దానిని వానికి క్రమంగా బయలుపరచాడు. కడకు, దేవునియొక్క ముందు అలోచన, మంచితనం, శక్తి, ప్రేమ అనేవి తన కుమారుని మానవ శరీరాకారంలో పంపడంవలన ప్రదర్శించాడు. దేవుని కుమారుడు ఇమ్మానుయేలు, “దేవుడు మనకు తోడు,” అవతరించడానికి యిష్టపడ్డాడు. పైగా, ఆయన తన్ను తాను *Go’el* విమోచకుడుగా చేసికొని, మన అపరాధములకు పరిహారము కలుగుటకై మన అందరికొరకు మరణించాడు. ఆయన పునరుత్థానమును, జీవమును – సమృద్ధియైన జీవమైయున్నట్టు ఎంత ఆనందంగా మనం చదువుతాం!

## ముగింపు

మానవ ఆరంభం, బాధ్యత, మహిమ నిరీక్షణను పరిపూర్ణంగా బయలుపరచినవాని వద్దకు సాధారణ మానవ హృదయాలు ఈడ్వబడతాయి. అవి సిలువ దృశ్యంవలన పట్టబడి, పునరుత్థానము యొక్క వైభవముచేత తేజరిల్లుతాయి. ప్రకృతిలోని ఉత్తమమైన, రమ్యమైన ఈవులన్నీ అతి శ్రేష్ఠమైన agape ప్రేమారూపము క్రింద బలాదూరై ఉండి పోతాయి. అద్వితీయ సత్య దేవుడైన ఆయనను, ఆయన పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవం. మనం ఆరాధించే దేవుడు ఆయనే.

---

సూచనలు

[1]Joyce Kilmer, *TREES & Other Poems* (Garden City, N.Y.: Doubleday & Co., 1914), 19.